క్లుప్తంగా

వీడీసీ అధ్యక్షుడికి సన్మానం



రాజంపేట: మండలంలోని శివాయిపల్లిలో ఆదివారం వాలంటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీడిసి అధ్యక్షుడు రామారావ్‌ను సన్మానించారు. ఆయన ఇటీవల వీడీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపిక



తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న బాలయ్య జూనియర్ నేషనల్ వాలీబాల్ టోర్నమెంటుకు రెఫరర్‌గా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్ర ప్రసాదు తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రానికి చెందిన దమ్మనపేట గంగాధర్‌కు రూ. 2.50 లక్షల విలువ చేసే ఎల్‌వోసీని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం అందజేశారు. గంగాధర్ అనారోగ్యానికి గురికావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

బోరుమోటార్ ప్రారంభం



నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నూతన బోరు మోటార్‌ను ఆదివారం జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోతె శ్రీను, ట్రాన్స్‌కో సిబ్బంది అంబ్రియా, వెంకటేశ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



కామారెడ్డి టౌన్: పట్టణంలోని 20వ వార్డుకు చెందిన పలువురు మైనార్టీ యువకులు ఆదివారం బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా నాయకుడు ఆసిఫ్, నాయకులు నేహాల్, లతీఫ్, జునేద్, సాజిద్, ముజీబ్, ఇబ్రహిం, సల్మాన్, రహమాన్, అజార్ పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని లింగాపూర్ గ్రామ ముదిరాజ్ నంబర్-1 సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా కోడూరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా నర్సింలు, కార్యదర్శిగా చిట్టబోయిన ప్రతాప్, సంయుక్త కార్యదర్శిగా బీమరి నాగరాజు, కోశాధికారిగా కోడూరి శేఖర్, సంయుక్త కోశాధికారిగా కోడూరి పెద్ద నర్సింలు, సమావేశ కార్యదర్శిగా చంద్రం, సలహాదారులుగా రమేష్, సిద్దిరాములు, ప్రభాకర్, ఇమ్మడి బాలనర్సు, నర్సింలు, రాములు, నడిపి నర్సింలు, శ్రీను, చిన్నలక్ష్మి ఎన్నికయ్యారు.

రైతుబంధు నిధులు జమ

బాన్సువాడ రూరల్: రైతుబంధు పథకం నిధులు మండలంలో రెండెకరాలలోపు ఉన్న 9,490 మంది రైతు ఖాతాల్లో రూ. 3.88 కోట్లు జమ అయినట్లు మండల వ్యవసాయాధికాణి కమల కిషన్ తెలిపారు. బ్యాంకుల నుంచి డ్రా చేసుకుని వాటిని వ్యవసాయ పనులకు వినియోగించుకోవాలని సూచించారు.

రోగులకు పండ్లు పంపిణీ



భిక్కనూరు/మాచారెడ్డి: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు భిక్కనూరులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాచారెడ్డి మండలం భవానిపేటలోని చిన్న పిల్లల అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేషు రెడ్డి, నర్సింలు, సురేషు, రాములు, నర్సింలు, నర్సరెడ్డి, బాబు, నవీన్, సిద్దరాములు, రమేష, శ్రీనివాస్, బుక్య గణేష్ నాయక్, సదార్ నాయక్, రమేష్ నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- కొత్త ఆశయాలతో ముందుకు..
- ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షల వెల్లువ



ఎల్లారెడ్డి ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఎమ్మెల్యే సురేందర్



కామారెడ్డి ఎస్సీ వసతి గృహంలో సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు, టీఎన్జీవోస్ నాయకులు

ఎల్లారెడ్డి/నాగిరెడ్డిపేట/లింగంపేట: విద్యార్థులు కొత్త ఏడాది నూతన ఆశయాలతో ముందుకెళ్లాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఆయన ఎల్లారెడ్డి ఎస్సీ బాలికల వసతి గృహం, నాగిరెడ్డిపేట, లింగంపేట కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థినులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి పట్టణ సమీపంలోని సరంపల్లి వద్ద ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నాగిరెడ్డిపేట సర్పంచ్ సునీతరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

భిక్కనూరు: నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ఆదివారం ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేషు, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పేష్కారి గిరిధర్, ఆర్టీసీ టీఎంయు కార్యదర్శి శ్రీరాం క్రిష్ణమూర్తి తదితరులు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు.

దోమకొండ: ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, సర్పంచ్ నల్లపు అంజలి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పలువురు తమ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేసి వాటిని వివిధ రంగులతో అలంకరించారు.

కామారెడ్డి అర్బన్: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు కొత్త సంవత్సర వేడుకలను స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాల వెంకట్‌రెడ్డి, బి.సాయిలు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ఎం.భరత్ పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట కస్తూర్బా పాఠశాలలో..

కామారెడ్డి టౌన్/ఎల్లారెడ్డి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డికి వెళ్లి కొత్త ఏడాదిలో శుభప్రదాలు కలగాలని వారు ఆకాంక్షించారు.

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్త ఏడాదిలో అందరి ఇంట వెలుగులు నింపాలని ఫాదర్ రెవరెండ్ ప్రసాద్ ఆకాంక్షించారు. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్‌తో పాటు పలువురు ఎస్సైలు ఎమ్మెల్యే సురేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



విప్ గంప గోవర్ధన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ..



దోమకొండలో ముగ్గులు వేస్తున్న మహిళలు



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ మంత్రి షబ్బీర్ అలీ

తాడ్వాయి: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఎంపీపీ కొడి రవి, వైస్ ఎంపీపీ ముదాం నర్సిములు, జెడ్పీటీసీ రమాదేవి, తహసీల్దార్ వెంకటేష్,, ఎంపీడీవో రాజ్‌వీర్‌తో పాటు రాజకీయ పార్టీలకు చెందిన వారిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్



మంత్రిని కలిసిన అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

కామారెడ్డి క్రైం: కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికారులు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అడిషనల్ ఎస్పీ అన్యోన్య, సీపీవో రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాల వెంకటరెడ్డి, బి.సాయిలు, ఇంటర్ బోర్డు నోడల్ అధికారి షేక్ సలాం శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



లింగంపేట కస్తూర్బా గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్



ఎమ్మెల్యే సురేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ శ్రీనివాసులు, సిబ్బంది



ఎల్లారెడ్డి సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్టీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి అర్బన్: సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) గురించి ప్రజలకు తెలియజేసేలా ముద్రించిన క్యాలెండర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్, అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అనోన్య, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం.రాజన్న, కారదర్శి బి.రఘుకుమార్, ఆర్టీఐ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, పీవీ నర్సింహం, శివపూజ లింబయ్య, అలీముద్దీన్, శ్రీనివాస్, షబానాబేగం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్నూరుకాపు సంఘం..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కిసాన్ మున్నూరుకాపు సంఘం నాయకులు

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని దేవునిపల్లి కిసాన్ మున్నూరుకాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆదివారం సంఘ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సదాశివ్, గోవర్ధన్, పట్నం గోపాల్, తోట అంజనేయు భానుశంకర్, కాసం రాజయ్య, ఆకుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియా ఆగడాలను నియంత్రించాలి



మాట్లాడుతున్న బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్

బాన్సువాడ రూరల్: బీర్కూర్ మంజీరా నది నుంచి అనుమతి లేకుండా తరలిస్తున్న ఇసుకను నియంత్రించాలని బీజేపీ బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. పోలీసుల సూచనలు పాటించకుండా అదుపులో తీసుకున్న ఇసుక ట్రాక్టర్లను మాఫియా బలవంతంగా తీసుకెళ్లడం శోచనీయం అన్నారు. సమావేశంలో నాయకులు లక్ష్మీనారాయణ, హన్మాండ్లు,సాయికిరణ్, శంకర్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర ప్రకటించాలి

నిజామాబాద్ కల్చరల్: కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతులు కష్టపడి పండిస్తున్న పంటలకు మద్దతు ధర ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెల్పూరు భూమయ్య డిమాండ్ చేశారు. అర్సపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు లక్షలోపు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షు డు నర్సయ్య, నాయకులు గోపాల్, సాయిలు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి



నరేష్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

మాచారెడ్డి: అయ్యప్ప స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్‌ను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాన్నాల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పాల్వంచ మర్రి వద్ద నరేష్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు తోట బాల్ రాజు, బూస సురేష్, నర్సింహ చారి, అనిల్, బాలచంద్ర, హారిక, భాస్కర్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన కారు

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి వద్ద జాతీయ రహదారిపై ఆదివారం పెను ప్రమాదం తప్పింది. నిజామాబాద్‌కు చెందిన ఒక కుటుంబం కారులో హైదరాబాద్ వెళ్తుండగా ఒక్కసారిగా టైర్ పేలిపోయింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో వాహనం రోడ్డుపైనే నిలిచిపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న వారు ఊపిరి పీల్చుకున్నారు.

ఊపందుకున్న వరినాట్లు



జక్కల్‌దాని తండా సమీపంలో నాట్లు వేసే పనిలో నిమగ్నమైన రైతులు

మండలంలోని నిజాంసాగర్ కాలువ కింద, బోరుబావుల వద్ద వరినాట్లు ఊపందుకున్నాయి. ప్రాజెక్టు, చెరువుల్లో నీరు పుష్కలంగా ఉండటంతో వరి నాట్లు వేస్తున్నారు. మరికొందరు రైతులు ట్రాక్టర్లతో పొలం దమ్ముచేస్తున్నారు. - బాన్సువాడ రూరల్

ఆధ్యాత్మికం

■ ముక్కోటి ఏకాదశికి ఆలయం ముస్తాబు



భిక్కనూరు: మండలకేంద్రలో అతిపురాతనమైన శ్రీ వెంకటేశ్వరాలయాన్ని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ముస్తాబు చేశారు. స్వామిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పబ్బ నాగరాజు, బోందుగుల నాగరాజయ్య, చీకోటి వెంకటేశం, పబ్బనాగార్జున్, బోందుగుల సత్యంలు తెలిపారు.

■ షిర్డీకి పాదయాత్ర

నిజాంసాగర్: మద్నూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు భక్తులు ఆదివారం షిర్డీకి పాదయాత్రగా బయలు దేరారు. బాబా దర్శనం అనంతరం తిరిగి రానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మద్నూర్ బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



షిర్డీకి పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

సాయి ఆలయంలో భక్తుల సందడి



సాయి ఆలయంలో భక్తుల సందడి



నస్రుల్లాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని నెమ్లి గ్రామంలో ఉన్న షిర్డీ సాయి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయ కమిటీ సభ్యులు ప్రాంగణాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు.

■ బోనాలతో ఊరేగింపు

బాన్సువాడ టౌన్: పట్టణంలో ఆదివారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. ఉదయం గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గంగారం, పెద్దలు సంగయ్య, అంజువన్ల సాయిలు, గాదం సత్యనారాయణ, హన్మండ్లు, లక్ష్మణ్, బాల్‌రాజ్, సాయి పాల్గొన్నారు.

■ వైభవంగా మహాపడి పూజ

సదాశివనగర్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయం వద్ద ఆదివారం మహాపడి పూజ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, ఆలయ చైర్మన్ జనగామ రాజు, గురు స్వాములు హోటల్ రాజు, చిట్టెపు వీరారెడ్డి, కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్ పాల్గొన్నారు.

నిజాంసాగర్: మద్నూర్ మండల కేంద్రంలో అయ్యప్పస్వామి సామూహిక పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములు ఇరుముడులతో అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు బయలు దేరారు.

బాన్సువాడ రూరల్: ఇరుముడి కట్టుకున్న పలువురు అయ్యప్పస్వాములు ఆదివారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు మామిల రాజు, ర్యాల విఠల్‌రెడ్డి, ముదిరెడ్డి విఠల్‌రెడ్డి, వీరప్ప ఇరుముడులు కట్టారు.

ఘనంగా భీమా కోరేగావ్ శౌర్య దివస్

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో ఆదివారం భీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు బాల సాయిలు, ఉల్లెంగ కిరణ్, సలహాదారులు ఉల్లెంగ వినయ్ కుమార్, మామిడి శివకుమార్, సాయిలు, శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాల సంఘం నాయకులు

రాజ్యాధికారం సాధించాలి

మోపాల్: సీపీయూఎస్‌ఐ వ్యవస్థాపకుడు మారోజు వీరన్న స్ఫూర్తితో దళిత, బహుజనులు రాజ్యాధికారం సాధించాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) నాయకులు మల్లికార్జున్ పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రామికనగర్‌లో ఆదివారం ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) ఆధ్వర్యంలో మారోజు వీరన్న 61వ జయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు వీరన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. దళిత, బహుజనులు, ఆదివాసీలు ఏకం కావాలని, వీరన్న స్ఫూర్తితో కులవర్గ పోరాటాలు నిర్మిస్తామన్నారు. నాయకులు రమేష్, నటానియల్ కుమార్, మల్లేష్, పోశన్న, కొంగర బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.